జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 03 అక్టోబర్ 2026  పేజీలు:19





## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 02,(ప్రజాజ్యోతి):**
మిర్యాలగూడ పట్టణం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ 157వ, జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాగర్ రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వివరాలు 2లో




# గాంధీజీని ఆదర్శంగా తీసుకుని మంచి జీవితాన్ని గడపాలి..

- జైలు నుంచి బయటకొచ్చాక నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి..
- పాఠశాలల్లో ఎక్కువ మంది.. జైల్లో తక్కువ మంది ఉండాలి
- అప్పుడే సమాజం బాగుపడుతుంది..
- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి):**
జైలు జీవితం నుంచి బయటకు వచ్చిన తర్వాత మహాత్మా గాంధీజీని ఆదర్శంగా తీసుకుని మంచి జీవితాన్ని గడపాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఖైదీలకు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఖైదీలు తమలో మార్పు తీసుకొచ్చుకుని నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. చదువురాని ఖైదీలు తప్పనిసరిగా విద్య నేర్చుకోవాలని, ఇందుకోసం జిల్లా యంత్రాంగం తరపున బోధ కులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజానికి అనుగుణంగా నడవడికను మార్చుకోవాలని అన్నారు. "పాఠశాలలో ఎక్కువ మంది.. జైల్లో తక్కువ మంది ఉన్నప్పుడే సమాజం బాగుపడుతుంది" అని పేర్కొన్నారు.

మిగతా 2 లో

## 'గ్రీన్ మిర్యాలగూడ' దిశగా అడుగులు....!

- వ్యర్థాలను గా వనరులుగా మార్చి పర్యావరణాన్ని పరిరక్షించడం లక్ష్యం- వేస్ట్ టు వెల్త్ విధానంతో శాస్త్రీయ,సుస్థిర వ్యర్థాల నిర్వహణకు కార్యాచరణ
- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ - ఏ ఫోర్ కాన్ సర్వీసెస్ సంస్థ ప్రతినిధులతో కలిసి డంపింగ్ యార్డ్ పరిశీలన



2 లో

## ఉద్యోగమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా చదవాలి

- 200 మంది అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం





**నల్లగొండ అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**
పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత సమయాన్ని వృథా చేయకుండా, స్పష్టమైన ప్రణాళికతో కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 200 మంది పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అభ్యర్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 47 రోజుల పాటు శిక్షణ అందించిన అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ.. ప్రతి అభ్యర్థి ఉద్యోగ సాధనే లక్ష్యంగా కృషి, పట్టుదలతో చదవాలని సూచించారు. సరైన ప్రణాళికతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిరంతరం సాధన చేస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు.

మిగతా 2 లో

# ‘గ్రీన్ మిర్యాలగూడ’ దిశగా అడుగులు...!

మొదటిపేజీ తరువాయి

**మిర్యాలగూడ, అక్టోబర్ 02,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణం లో లెగసీ వేస్ట్‌తో పాటు ప్రతిరోజూ ఉత్పత్తి అవుతున్న ఫ్రెష్ మున్సిపల్ వ్యర్థాలకు శాస్త్రీయ,పర్యావరణహిత మరియు సుస్థిర పరిష్కారాలను అమలు చేసే దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయి.మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) ఆధ్వర్యంలో పట్టణాన్ని పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో “గ్రీన్ మిర్యాలగూడ వెల్త్ అవుట్ అఫ్ వేస్ట్ ” అనే సమగ్ర ఆలోచనను ముందుకుతీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ అంశంపై శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మున్సిపల్ కమిషనర్ శ్రీజారెడ్డి ,మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు మరియు ఏ ఫోర్ కాన్ సర్వీసెస్ ప్రతినిధుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో పట్టణంలోని వ్యర్థ నిర్వహణపై సమగ్రంగా చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే నేతృత్వంలో డంపింగ్ యార్డును సందర్శించి అక్కడ పేరుకుపోయిన లెగసీ వేస్ట్, ఫ్రెష్ వేస్ట్ పరిస్థితులనుప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రస్తుత వ్యర్థాల పరిమాణం, సేకరణ, తరలింపు, ప్రాసెసింగ్ తదితర అంశాలపై మున్సిపల్ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఏ 4 కాన్ సర్వీసెస్ ప్రతినిధులు మాట్లాడుతూ లెగసీ వేస్ట్‌కు సైంటిఫిక్ రెమెడియేషన్ , సిగ్రెగేషన్ ఆర్ డి ఎఫ్ రికవరీ విధానాలను, అలాగే ఫ్రెష్ ఆర్గానిక్ వేస్ట్‌కు వుబ్,వెల్త్ అవుట్ అఫ్ వేస్ట్ రిసోర్స్ రికవరీ విధానాలను ప్రాథమికంగా వివరించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల నుంచి సేకరించే వ్యర్థాలను మూలం వద్దనే శాస్త్రీయంగా వేరు చేసి , వాటిలోని ఉపయోగకరమైన పదార్థాలను తిరిగి వనరులుగా మార్చే విధానాన్ని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంటుందన్నారు.

**ప్రత్యేకంగా:-**

గ్రీన్/ఆర్గానిక్ వేస్ట్‌ను శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసి విలువైన బయో-రిసోర్సెస్ మరియు ప్రోటీన్ ఫీడ్ ఉత్పత్తికి అవసరమైన వనరులుగా మార్చే అవకాశాలను పరిశీలించడం. పశుసంవర్ధక, ఆక్వాకల్చర్ తదితర రంగాలకు అవసరమైన ప్రోటీన్ ఆధారిత ఫీడ్ తయారీకి వ్యర్థాల నుంచి వనరులను వినియోగించే సాంకేతిక విధానాలను అభివృద్ధి చేయడం. ప్లాస్టిక్ వ్యర్థాలను ఇతర వ్యర్థాల నుంచి వేరు చేసి శాస్త్రీయంగా రీసైకిల్ చేయడం ద్వారా తిరిగి ఉపయోగించగల ప్లాస్టిక్ రీసైకిల్ మెటీరియల్/గ్రాన్యూల్స్ వంటి ఉత్పత్తులుగా మార్చడం.రీసైకిల్ చేయగల పదార్థాలను తిరిగి ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడం ద్వారా ల్యాండ్‌ఫిల్‌పై ఆధారపడటాన్ని తగ్గించడం. హాస్పిటల్/బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ మున్సిపల్ వ్యర్థాలతో కలపకుండా ప్రత్యేకంగా సేకరించి, సంబంధిత నిబంధనలు మరియు శాస్త్రీయ విధానాలకు అనుగుణంగా నిర్వహించడం. వ్యర్థాలను యథేచ్ఛగా భూమిలో పడేయడం, కాల్చడం వంటి పర్యావరణానికి హానికరమైన పద్ధతులను తగ్గించి, శాస్త్రీయ ప్రాసెసింగ్ మరియు రిసోర్స్ రికవరీకి ప్రాధాన్యత ఇవ్వడం.

**మూలం వద్దే వ్యర్థాల వేరు తో కాలుష్య నియంత్రణకు కీలక అడుగు:-**

గ్రీన్ మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, ప్లాస్టిక్, రీసైకిల్ చేయగల పదార్థాలు మరియు ప్రత్యేకంగా నిర్వహించాల్సిన వ్యర్థాలను సాధ్యమైనంత వరకు మూలం వద్దే వేరు చేసి సేకరించే వ్యవస్థను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.దీంతో ఒకవైపు పట్టణ పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు మరోవైపు డంపింగ్ యార్డులకు చేరే వ్యర్థాల పరిమాణాన్ని తగ్గించడం, పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించడం, వ్యర్థాల్లోని విలువైన వనరులను తిరిగి వినియోగించడం సాధ్యమవుతుందన్నారు.తెలంగాణలో వినూత్న మోడల్‌గా అభివృద్ధి చేసే దిశగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ రికవరీ, ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ మోడల్‌ను అభివృద్ధి చేసి, భవిష్యత్తులో ఇతర పట్టణాలకు కూడా ఆదర్శంగా నిలిచే విధంగా ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచనపై సంస్థ ప్రతినిధులు కూలంకషంగా వివరించారు.ప్రస్తుత లెగసీ వేస్ట్‌ను తొలగించడం మాత్రమే కాకుండా,ఈరోజు వ్యర్థాన్నిపరిష్కరించడం



రేపటి లెగసీ వేస్ట్‌ను నివారించడం అనే దీర్ఘకాలిక లక్ష్యంతో వ్యవస్థను రూపొందించనున్నామన్నారు .ఈ కార్యక్రమానికి సంబంధించిన సాంకేతిక, ఆర్థిక మరియు కార్యాచరణ అంశాలను సమగ్రంగా పరిశీలించి,మిర్యాలగూడ పట్టణానికి అనుగుణంగా లెగసీ వేస్ట్ రిమీడియేషన్, ఫ్రెష్ వేస్ట్ మేనేజ్‌మెంట్, సోర్స్ సెగ్రిగేషన్, రీసోర్స్ రికవరీ మరియు పర్యావరణ పరిరక్షణ అంశాలతో కూడిన సమగ్ర డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ )ను ఏ ఫోర్ కాన్ సర్వీసెస్ సంస్థ సిద్ధం చేసి మున్సిపల్ అధికారులకు సమర్పించనుందని అధికారులు వెల్లడించారు.ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆలోచనలకు అనుగుణంగా, మిర్యాలగూడను పరిశుభ్రమైన, పర్యావరణహితమైన మరియు వేస్ట్‌ను వనరుగా మార్చే “గ్రీన్ మిర్యాలగూడ”గా అభివృద్ధి చేసే దిశగా చర్యలు కొనసాగనున్నాయని పట్టణ ప్రజలకు వ్యర్థాల నుండి ఉపశమనం కలగనుంది .ఈ కార్యక్రమంలో ఏఫోర్ కాన్ సర్వీసెస్ డైరెక్టర్స్ నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఇన్చార్జ్ అంబటి నవ కుమార్, వంగల సతీష్, ఆద్యాల విజయ్ కుమార్ రెడ్డి, రతన అజిత్,బృంద సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా చదవాలి

మొదటిపేజీ తరువాయి

పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని, సమాజంలోని ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని యువతకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలకు విద్య, వైద్య రంగాల్లో ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.గత 12 సంవత్సరాలుగా ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. విద్యావంతులు, మేధావుల ఆకాంక్షలకు అనుగుణంగా ఫౌండేషన్‌ను స్థాపించి, పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉద్దీపన ఫౌండేషన్ కోఆర్డినేటర్ చెరుకు సతీష్, హైదరాబాద్ ఆర్‌సీ రెడ్డి కోచింగ్ సెంటర్ ఫ్యాకల్టీ వేముల సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాధగోని కొండయ్య, పట్టణ అధ్యక్షుడు లింగాల వెంకన్న, గాజుల సుకన్య, కరుణాకర్ రెడ్డి, కేతేపల్లి మండల అధ్యక్షుడు ఎడ్ల ప్రవీణ్, బొజ్జ సుందర్, యాసారపు వెంకన్న, రాజకొండ సునీల్, ఉద్దీపన పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీని ఆదర్శంగా తీసుకుని మంచి జీవితాన్ని గడపాలి..

మొదటిపేజీ తరువాయి




జైల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, శిక్ష అనంతరం బయటకు వచ్చిన వారు లక్ష్యంతో జీవిస్తూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. స్వయం ఉపాధి కల్పనకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు.జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జి కె. కవిత మాట్లాడుతూ ఖైదీలు జైలులో లభిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ఓపిక, సంస్కారాన్ని అలవర్చుకుని మంచి పౌరులుగా బయటకు రావాలని కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి హిమబిందు మాట్లాడుతూ మానవతా విలువలు పెంపొందించుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు చదువుపై ఆసక్తి చూపాలని సూచించారు. అదనపు ఎస్పీ రమేష్ మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన పెంచుకుని, జైలు జీవితం అనంతరం బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని అన్నారు.ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలైన ఖైదీలకు కలెక్టర్, అదనపు సెషన్స్ జడ్జిలు వారికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కే. ఆనందరావు, జైలు వైద్యుడు డాక్టర్ కిరణ్, జైలర్లు అచ్చయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గాంధీజీ దేశానికి అందించిన సేవలను, సత్యం, అహింస, శాంతి మార్గంలో ఆయన సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డితో పాటు,ఉద్యమ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎండి.ఇలియాస్ ఖాన్,ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎండి.మగ్దుం పాషా, ఎండి.మాజీద్, పద్మశెట్టి కోటేశ్వర రావు, బంటు శ్రీనివాస్, ధనావత్ బాలాజీ నాయక్ తిరంశెట్టి కోటేశ్వర రావు,పెండ్యాల పద్మ, షేహానాజ్ బేగం,కోదాటి రమా,చిత్రం ఉమా, యర్రమల్ల దినేష్, ఎండి.షోయబ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ఆఫీస్ లో ఘనంగా గాంధీ, శాస్త్రీ ల జయంతి వేడుకలు

**మిర్యాలగూడ, అక్టోబర్ 02,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణం లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాదినేని శ్రీనివాసరావు అధ్యక్షతన వన్ టౌన్ బీజేపీ అధ్యక్షుడు బంటుగిరి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ లాల్ బహుదూర్ శాస్త్రి ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ, వారి మార్గంలో ఈ దేశ పౌరులందరూ నడుస్తూ వారు కలలు కన్న ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు బిజెపి జిల్లా కార్యదర్శి చిల్లంచర్ల అభి, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వర్లు, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గోనె కవితరెడ్డి, ఓబిసి పట్టణ ఉపాధ్యక్షుడు వెలిజాల కొండలు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో డీ సి ఎం డ్రైవర్ మృతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 02,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామ శివారులో గురువారం రాత్రి నార్కట్‌పల్లిఅద్దంకి రహదారిపై కిష్టాపురం భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన రోడ్డు డీసీఎం డ్రైవర్ మృతి చెందిన సంఘటన జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా న్యూజెండ్ల గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి క్రిష్ణారెడ్డి (52) డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన దర్శి నుండి హైదరాబాద్‌కు కరివేపాకు లోడుతో వెళ్తుండగా, భారత్ పెట్రోల్ బంక్ సమీపంలోకి చేరుకున్న సమయంలో ముందుగా వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని వెనుక వైపు నుండి ఢీకొట్టారు.ప్రమాదం తీవ్రతకు డీసీఎం రోడ్డు ఎడమ వైపునకు ఒరిగిపడగా, క్రిష్ణారెడ్డి వాహనంలో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలపాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.ఈ ఘటనపై మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం మరియు దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగు తోందన్నారు ప్రజలు రహదారులపై వాహనాలను అప్రమత్తంగా, జాగ్రత్తగా నడుపుతూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ ఐ కోరారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## - అంబేడ్కర్, గాంధీజీ విగ్రహాలకు వినతి..

## ప్రింట్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో నిరసన

**మల్లేపల్లి, అక్టోబర్ 2, (ప్రజాజ్యోతి):** మల్లెపల్లి మండల కేంద్రంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మల్లేపల్లి మండల ప్రింట్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రింట్ మీడియా రంగంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి తగిన పరిష్కారం చూపాలని సభ్యులు కోరారు.ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి, మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వినతి సమర్పించారు. జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు, భద్రత, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండే జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాల్సి రావడం బాధాకరమని ప్రింట్ మీడియా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.అనంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టారు. కార్యక్రమంలో మల్లేపల్లి మండల ప్రింట్ మీడియా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఆలేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**ఆలేరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దడిగే రమేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను, ఆయన పాటించిన సత్యం, అహింసా సిద్ధాంతాలను గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సిరిగిరి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుగుల కుమారస్వామి, కోశాధికారి శ్రావణ్, గౌరవ అధ్యక్షులు జుల శ్రీధర్ గౌరవ సలహాదారులు ఉపేంద్ర చారి, మల్లిగారి శ్రీనివాస్, బీరయ్య,దడిగే అనిల్, శివకుమార్, గుండు మధుసూదన్, బూడిద నరేష్, షేక్ మొహమ్మద్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.





# గాంధీజీ ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం

**దేవరకొండ, అక్టోబర్ 02,(ప్రజా జ్యోతి) :** మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా దేవరకొండ 16వ వార్డు గాంధీ బజార్‌లో గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వర్కర్లతో కలిసి గాంధీజీ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాంధీజీ సత్యాగ్రహం, అహింసా మార్గాలతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు.గాంధీజీ కలలుగన్న సమానత్వం, సామాజిక న్యాయం, శాంతి, సోదరభావం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేయడం మాత్రమే కాకుండా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ వర్కర్లు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.





# బాల్య వివాహాలను నిర్మూలించాలి

## - జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహారావు



**గరిడేపల్లి,అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**

బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి,గ్రామాలను బాల్య వివాహ రహిత ఆదర్శ గ్రామాలు గా తీర్చిదిద్దాలని జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహా రావు అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి,కీతవారిగూడెం గ్రామాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వ హించిన గ్రామసభల్లో బాల్య వివాహ రహిత ఆదర్శ గ్రామాలు గా తీర్మానం చేశారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని,వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.బాలల హక్కులు,రక్షణ బాల కార్మిక వ్యవస్థ,బాలలపై వేధింపులు,అనాథ బాలల సంరక్షణ,దత్తత విధానం,మిషన్ వాత్సల్య కార్యక్రమాలపై ప్రజల కు అవగాహన కల్పించారు బాలలకు సంబంధించిన సమస్యలు ఎదురైతే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులు, గ్రామస్థులు,ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరా రు.బాలల రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య,బొల్లేపల్లి రామనాధం, సూపర్‌వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు జానకి,నాగేశ్వరరావు,జిల్లా బాలల పరి రక్షణ విభాగం సిబ్బంది సాయి త్రిలోక్,వంశీ, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,గ్రామ పెద్దలు,ప్రజాప్రతి నిధులు,తల్లిదండ్రులు,బాలలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి ఊరకుంట ల నిర్మాణం అవసరం

## - జిల్లా జెయింట్ కమిషనర్ శ్రీనివాస్





**ఆలేరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**

నీడి సంరక్షణలో భాగంగా ఇంటింటికి ఇంకుడు గుంత కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ప్రతి రైతుకి ఫారం పండు ప్రతి గ్రామానికి ఊరకుంటల నిర్మాణం బోరుబావులకి రీఛార్జ్ నిర్మాణం గ్రామంలో మౌలిక వసతుల కింద కాంపౌండ్ వాల్ అవసరమని జిల్లా జెయింట్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ రాజిపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ కంతి మధు ఆధ్వర్యంలో వి జి పీపీ రెండవ గ్రామసభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ 2026-2027 ఆర్థిక సంవత్సరంలో విబి జి ఆర్ ఏ ఎం గాను 68450 పని దినాలకు గాను 1,05,10,500 లేబర్ బడ్జెట్ గాను గ్రామంలో గుర్తించిన చేపట్టబోయే పనులను గురించి వివరించారు. భవనాల మరమ్మతులకు అంగన్వాడి మహిళా భవనాలు పాఠశాలలో కిచెన్ షెడ్లు మట్టి రోడ్ల నిర్మాణము కల్వర్టుల నిర్మాణము జీవనోపాదుల కింద పశువుల నీటి తొట్లు పశువుల పాకలు పండ్ల తోట పెంపకం, చేపట్టవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఏపీడి నవీన్ , ఎంపీ ఓ అనురాధ, ఏపీఎం ఆదిత్య వర్ధన్, డిటిసి రాజశేఖర్, ఏపీవో నిమ్మల అరుణకుమారి, ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ భార్గవి, ఇన్చార్జి ఈసీ రామచంద్రయ్య, టెక్నికల్ అసిస్టెంట్ మానస, పంచాయతీ కార్యదర్శి సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక, గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజాప్రతినిధులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**భువనగిరి,రూరల్ అక్టోబర్ 2(ప్రజాజ్యోతి)**



గాంధీ జయంతి సందర్భంగా మన గ్రామ,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మరియు పాలక వర్గం ఆధ్వర్యంలో మన గ్రామం లోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం గ్రామ పంచాయతీ వద్ద గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ సత్యం,మరియు అహింస అనే రెండు బలమైన ఆయుధాలతో గాంధీ మనకు స్వాతంత్రం సాధించి పెట్టారని,ఆయన జీవితం మనకు ఎప్పుడూ సత్యాన్ని పాటించాలని తోటి వారికి సహాయం చేయాలని నేర్పుతుందని, ఆయన ఆశయ సాధన కోసం గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరు దేశాభివృద్ధి కోసం తన వంతు కృషి చేయాలని కోరారు.అనంతరం నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని గ్రామ సమస్యల పై చర్చించారు.ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ ఉపసర్పంచ్ వార్డు, సభ్యులు సింగిల్ విండో డైరెక్టర్ మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలి ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల డిమాండ్

**హాలియా,అక్టోబర్2(ప్రజా జ్యోతి)**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సుదీర్ఘ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా టి యూ డబ్ల్యూ జె (ఐ జె యు) జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన హాలియా ప్రధాన సెంటర్ గాంధీ బొమ్మ వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ... రాత్రింబవళ్లు సమాజ హితం కోసం శ్రమిస్తున్న విలేకరుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని,ఇళ్ల స్థలాలు కేటాయించాలని,హెల్త్ కార్డులు మంజూరు చేసి ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ,వారికి రక్షణ కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం స్వీకరించిన తహసీల్దార్ స్పందిస్తూ... జర్నలిస్టుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ విలేకరులు,వద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, నామ లింగయ్య, సముద్రాల దామోదర్, మహమ్మద్ కరీం,శ్రీధర్ రెడ్డి,వనమాల కోటేష్,జాన్ రెడ్డి,రవీందర్ రెడ్డి,రమణ ఫొటోగ్రాఫర్లు,తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**హాలియా,అక్టోబర్2(ప్రజా జ్యోతి)**

అనుముల మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఇటీవల పలు రకాల అనారోగ్యంతో వైద్య సేవలు పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.99,000 వేల విలువైన సీఎం సహాయనిది చెక్కులను అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్ అందించారు. శుక్రవారం పాలెం గ్రామంలో సర్పంచ్ జిల్లా హరిబాబు సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు.అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ సదుపాయాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# హాలియా మున్సిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

**హాలియా,అక్టోబర్2(ప్రజా జ్యోతి)**

మహాత్మా గాంధీ చూపిన సత్యం అహింస శాంతి సత్యాగ్రహ మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం హాలియా మున్సిపల్ సమావేశ మందిరంలో గాంధీజీ చిత్రపటానికి మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కలిసి చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం అహింస శాంతి సత్యాగ్రహం మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో శాంతి సామరస్యాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, ప్రసాద్ నాయక్,బొంగరాల యేసు రాజు యేసు,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,మహమ్మద్ సలహాదారులు మజాహర్ మొహినుద్దీన్, ఎడవల్లి రంజిత్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

# పాత్రికేయుల హక్కులు, సంక్షేమానికి సహకరిస్తా

## - జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

## - ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. పాత్రికేయుల హక్కులు, భద్రత, సంక్షేమానికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.గాంధీ జయంతిని పురస్కరించుకుని టీయూడబ్ల్యూజేఐజేయూ నకిరేకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘం నాయకులు పలు డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నూతన మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, పాత్రికేయుల భద్రతకు జాతీయ స్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల ద్వారా గతంలో కల్పించిన హక్కులను పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు న్యాయం జరిగేలా కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల హామీ మేరకు నల్లగొండ నగరంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు అందించి, నగదు రహిత వైద్య సేవలు కల్పించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయుల వృత్తిపరమైన భద్రతతో పాటు వారి కుటుంబాల సంక్షేమానికి



ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టులు అందజేసిన వినతిపత్రంలోని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. తన పరిధిలో పరిష్కరించగల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఐజేయూ నకిరేకల్ మండల అధ్యక్షుడు బెల్లి సాయి, ప్రధాన కార్యదర్శి గడగోజు రవీంద్రాచారి, ఉపాధ్యక్షుడు తూడి మోహన్, సీనియర్ జిల్లా నాయకులు కందగట్ల శ్రీధర్, రాంబాబు, మాచర్ల రాములు, జర్నలిస్టులు నరసింహ, శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, గోపిగోవర్ధన్, నిమ్మల సైదులు, చందు, ప్రభాకర్, నారాయణ, యాదగిరి, నాగరాజు, బంటు రమేష్, విజయ్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై రాత పరీక్ష నిర్వహించడం జరిగింది

**భువనగిరి, అక్టోబర్ 2(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణంలోని స్థానిక,జలీల్ పురా లో గల ఖదీం జామియా ఇస్లామి యా అరేబియా పాఠశాలలో జలీల్ పుర,మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై రాత పరీక్ష నిర్వహించడం జరిగింది.ఈ రాత పరీక్షలో 200,మంది అభ్యర్థులు పాల్గొని పరీక్ష రాశారు ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి సుజావుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులలో మహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్రపై అవగాహన కల్పించడం మరియు వారి సూత్రాలను తెలియ జేయడం కొరకు ఈ పరీక్ష నిర్వహించడం జరిగింది అని వారు అన్నారు.ప్రతి పౌరుడు మహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్రను మరియు వారి సూత్రాలను తెలుసుకొని వారు సూచించిన అడుగు జాడల్లో నడిచి కష్టపడి ఇష్టంతో చదివి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని కోరారు. చదువు ద్వారానే అభివృద్ధి సాధించవచ్చు అని వారు ఈ సందర్భంగా సూచించారు.మహమ్మద్ ప్రవక్త మానవునికీ మానవనియతను నేర్పారు. మరియు శాంతి మార్గంలో నడవాలని మానవులను సూచించారు కావున మానవులందరూ శాంతి మార్గాన్ని ఎంచుకొని సమాజంలో శాంతి యుతంగా ఎదగాలని మరియు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఈ సందర్భంగా వారు సూచించారు ఈ కార్యక్ర మంలో కమిటీ, గౌరవ అధ్యక్షుడు అత్త ఉర్ రెహమాన్,ముస్తాక్ చౌదరి ప్రధాన సలహాదారుడు అబ్దుల్ మతిన్ఇషాక్ ఫుర్ఖాన్,సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**భువనగిరి,రూరల్ అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)**

జెతురం తండా గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్,తెలంగాణ గిరిజన సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా,నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం,అహింస స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు.అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో స్వచ్ఛ భారత్ పరిశు భ్రత,వికసిత్ భారత్గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ ), తాగునీటి సరఫరా, వి.బి.జి.రామ్ జీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులు,మట్టి రోడ్లు, మహిళా సంఘాల భవనం, గ్రామపంచాయతీ భవనం, కాంపౌండ్ తదితర అభివృద్ధి పనులపై చర్చించారు.గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి ప్రణాళిక రూపొందించి,ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామసభలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సక్కుబాయి మోహన్ నాయక్,వార్డ్ సభ్యులు నరేందర్ నాయక్,బద్రు నాయక్,మంజుల బాయి ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ నాయక్,మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రెవెన్యూ ఇన్స్పెక్టర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన రెవిన్యూ ఉద్యోగుల సంఘం

**భువనగిరి రూరల్ అక్టోబర్ 2(ప్రజాజ్యోతి)**



గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలంలో,విధి నిర్వహణలో ఉన్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె,వెంకట్ రెడ్డి పై కావాలని దాడి చేసిన వారిని కఠినంగా,శిక్షించాలని,గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మరియు,రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు సునీల్ మాట్లాడుతు వివాదం లో ఉన్న,ఫౌతి విషయం లో పట్టా మార్పు చేయడం కోసం బొమ్మలరామారం రైతు తహసీల్దార్ కార్యాలయానికి కి వచ్చి రెవిన్యూ ఇన్స్పెక్టర్,వెంకట్ రెడ్డి పై అనుచితంగా ప్రవర్తించి,దుర్భాశలాడిన విషయం లో వారిపై పోలీస్ వారికి ఫిర్యాదు చేయడంతో ఆ రైతు పై ఎఫ్ ఐ ఆర్ చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులపై ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా, కఠిన చర్యలు తీసుకొని ఉద్యోగులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.అలాగే రెవిన్యూ ఉద్యోగుల పై కాని ఇతర డిపార్ట్మెంట్ ల ఉద్యోగుల పై కాని ఎవరైనా దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఇటువంటి దాడులు జరిగినప్పుడు ఉద్యోగులు అందరు సంఘటితంగా ఎదురుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లొ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ,మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కె,శ్రీనివాస్ మరియు పి,దనంత రాష్ట్ర,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం పసల ఫౌండేషన్ చైర్మన్ అర్జున్

**ఆలేరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**

ఇంటర్ డిగ్రీ చదివి ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పసల ఫౌండేషన్ పనిచేస్తుందని చైర్మన్ అర్జున్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఇండోర్ స్టేడియంలో క్రీడల గోడపత్రిక ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ







అక్టోబర్ 11 నుండి 18 వరకు పసల ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఫౌండేషన్ తరపున ఉపాధి కల్పిస్తామని రైతులకు ఫర్టిలైజర్ పై ఎరువులు అవగాహన ఉపయోగం పై అనేక కార్యక్రమాలు చేపట్టమన్నారు. నల్లగొండ సూర్యపేట యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధనసరి సీతక్క ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య మందుల సామెల్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలను అందర్నీ ఆహ్వానిస్తున్నామన్నారు. ఈవెంట్ ఎంట్రీ ఫీజు 10000 ఉంటుందన్నారు గెలుపొందిన క్రీడాకారులకు 1,50,000 రూపాయలు రెండవ సైజు 75 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసల ఫౌండర్ సాగర్, కన్వీనర్ రాజు, సీఈవో శంకర్ ప్రదీప్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కౌన్సిలర్ సుమయ్య తబస్సుం

**భువనగిరి,అక్టోబర్ 2(ప్రజాజ్యోతి)**

భారతదేశ మాజీ ప్రధాని స్వాతంత్ర్య సమర యోధుడు దేశభక్తుడు నిరాడంబ రతకు ప్రతీక లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను భువనగిరి పట్టణంలోని 31వ వార్డు బంజా రాహిల్స్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన,31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ అనంతరం వారు మాట్లాడుతులాల్ బహదూర్ శాస్త్రి దేశ సేవకు,నిజాయితీకి క్రమ శిక్షణకు,నిరాడం బరతకు నిలువెత్తు ప్రతీక అని అన్నారు. అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ సాధారణ జీవన విధానాన్ని కొనసాగిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు బానోతు సోమయ్య బానోతు,సంతోష్ మన్సూర్ వల్లమ్దాసు రాము,జగదీశ్ సాంబయ్య,సతీష్ నాయక్ బానోతు అనూషా,బానోతు జ్యోతి,ధనమ్మ,లలిత పావని,రమా,రంజిత్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



# గుడిపల్లి గ్రామంలో ఘనంగా గాంధీ జయంతి, గ్రామ సభ



**గుడిపల్లి, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి) :**

గుడిపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం గాంధీ జయంతి కార్యక్రమంతో పాటు విబిజిఅర్ఎయంజి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి, వాటిపై చర్చించారుగ్రామ సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ సమస్యలు, రాబోయే అభివృద్ధి పనులపై చర్చించామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అర్వపల్లి శ్రీను, కార్యదర్శి విజయరెడ్డి, వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ, బోడ నాగరాజు, రమేష్, దారం సైదమ్మ, స్వామి, ఒట్టేపు శ్రీను, వివిధ శాఖల ఉద్యోగులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సైదులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# బెస్ట్ టీచర్ గా అవార్డు అందుకున్న గోద సంపత్ గౌడ్

**భువనగిరి,అక్టోబర్ 2(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణంలో బిస్మార్ట్,అసోసియేషన్ నిర్వహించిన గురు పూజోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా,అవార్డు అందుకున్న గోదా సంపత్ గౌడ్, ఈ సందర్భంగా పట్టణంలోగురుపూజోత్సవాన్ని బడ్జెట్ మేనేజ్మెంట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం,ఎంపీ చామల,ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు ఈ సందర్భంగా జలంధర్ రెడ్డి మాట్లాడుతు గురువులు అంటే తల్లి దండ్రులతో సమానమని విద్యార్థుల భవిష్యత్ మొత్తం గురువులపై ఆధార పడి ఉంటుందని అన్నారు. అటువంటి ఉత్తమ గురువులను ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు.ఉత్తమ ఉపాధ్యాయుడిగా గోదా సంపత్ గౌడ్ ను సన్మానించి బిస్మార్ట్ యాదాద్రి జిల్లా అధ్యక్షురాలు ప్రెసిడెన్సీ విద్య సంస్థ ల చైర్మన్ తీగల జయలక్ష్మి చేతుల గీతాంజలి కళాశాల కరెస్పాండెంట్ మధిర మల్లేశం సాయి కృప విద్యాసంస్థల కరెస్పాండంట్ మీదుగా అవార్డు ను అందజేశారు.సంపత్ మాట్లాడుతు అవార్డు ను అందుకోవడం చాలా సంతోశం గా ఉందని భవిష్యత్ లో విద్యార్థుల ను ఉన్నత స్థాయిలో నిలపడమే తన ప్రధాన ఉద్దేశమని అన్నారు.



# రాష్ట్ర క్రీడలకు ఎన్నికైన జిల్లా బాలికల జట్టు

**ఆలేరు అక్టోబర్ 2 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలికల జట్టు శుక్రవారం ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి హాజరై ఎంపికైన బాలికలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 10 నుండి 12 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో జరుగు రాష్ట్ర క్రీడల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, కోశాధికారి గంధ మల్ల కుమార్ టెక్నికల్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ సురేందర్ మంగళగిరి నరేష్ రాజేష్ రమేష్ రెడ్డి సాత్విక విజయలక్ష్మి రవికుమార్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలి, ప్రజల రాజ్యాంగ హక్కులను కాపాడాలి

## - ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు

**ఆలేరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలని సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తను అధికారం వచ్చినప్పటి నుండి మొదటి ఐదు సంవత్సరాల కాలంలో ప్రజల మధ్య విపరీతమైన వైశాల్యాలను సృష్టించి అధికారం పదిలం చేసుకోవాలని ప్రయత్నం చేసిందని రెండో దఫా అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల వ్యతిరేకతలను పరిపాలనలో తమ వైఫల్యాలను ఆర్థిక దోపిడిని ప్రజలు గుర్తించడంతో ఎన్నికల సంఘాన్ని తమ చెప్పు చేతల్లో ఉంచుకొని రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి ప్రజలకు ఉన్న ఓటు హక్కును కాలరాసే విధంగా సిఇసి జ్ఞానేశ్ కుమార్ లాంటి తప్పుడు అధికారులను ఉపయోగించుకొని పబ్బం గడుపుకోవాలని చూస్తుందని అన్నారు ముగ్గురు ప్రధాన ఎన్నికల అధికారులు ఉన్నప్పటికీ తీసుకుంటున్నటువంటి నిర్ణయాలు ఏకపక్షంగా ఉన్నాయని మిగతా ఇద్దరు అధికారులు స్పష్టంగా గ్యానేశ్ కుమార్ పై తిరుగుబాటు చేయడంతో ఆయనకు ఆ పదవిలో కొనసాగే హక్కు లేదు అని అదేవిధంగా కేంద్ర ఎన్నికల సంఘాన్ని జుజ×ని సంస్కరించాలని ఎన్నికల అధికారులను ఎన్ను కోవడంలో పారదర్శకత పాటించాలని ప్రధాని ఎన్నిక అధికారులను ఎన్నుకునే పద్ధతిలో మార్పులు చేయాలని ప్రతిపక్షాలకు రాజ్యాంగ సంస్థలకు విలువ ఇచ్చే విధంగా నిర్ణయాలు చేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు సెప్టెంబర్ 23న ఇండియన్ ఎక్స్ప్రెస్లో ప్రచురితమైన ప్రత్యేక సమగ్ర సవరణ (౹ా×=)కు సంబంధించిన సంచలనాత్మక వెల్లడింపులు, కేవలం ఆ ప్రక్రియపైనే కాకుండా, ముఖ్యంగా భారత ఎన్నికల సంఘం (జుజ×) సమగ్రతపైనా తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని దీనివల్ల భవిష్యత్తులో ప్రజలు ఓటు వేయాలంటేనే వెనుకడుగు వేసే పరిస్థితులు దాపరిచాయని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్ జూకంటి పౌలు వడ్డేమాన్ బాలరాజు ఘనగాని మల్లేశం మిట్ట శంకరయ్య మోరీగాడి అశోక్ ఎండి మతిన్ ఎండి ఖలీల్ డి వై ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షుడు యాసారపు ప్రసాద్ బద్దం ముత్తిరెడ్డి చెక్క పరశురాములు బర్ల సిద్ధులు పరుష నాగరాజు, చింతల నాగరాజు విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంజనపల్లి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు అందుకున్న వంగూరి వీరయ్య

**త్రిపురారం అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలో లోని అంజన్న పల్లి గ్రామానికి చెందిన వంగూరి వీరయ్య తల్లిదండ్రులు వంగూరి పెద్ద దుర్గయ్య ఆశమ్మ ఉపాధ్యాయులుగా సేవలందించి ఎంతో మంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించి విద్యార్థులను ఆఫీసర్లుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా తీర్చిదిద్దినారు ఆనాడు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకొని మిర్యాలగూడ నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తూ ఎంతోమంది ఉపాధ్యాయులతో ప్రశంసలు అందుకొని అంజన పల్లి గ్రామంలో మంచి మనసున్న మహారాజుగా బంధువులతో గ్రామ పెద్దలతో అభినందనలు పొంది నేడు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారు.



# రెవిన్యూ ఇన్స్పెక్టర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

## - గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ

**ఆలేరు అక్టోబర్ 2 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో విధి నిర్వహణలో ఉన్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి పై కావాలని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని గ్రామ పాలన ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ కోరారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వారు మాట్లాడుతూ బొమ్మలరామారావు రైతు ఆఫీస్కు వచ్చి ఆరే వెంకట్ రెడ్డి పై అనుచితంగా ప్రవర్తించి దుర్భాషలాడిన విషయంలో వారిపై పోలీసువారికి కంప్లీట్ చేయగా రైతుపై ఎఫ్ఐఆర్ చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ నోరవతం కాకుండా రెవిన్యూ ఉద్యోగులపై ఎవరూ ఇబ్బందికి గురిచేసిన అందరం సంఘటితంగా ఎదుర్కోవాలని గుర్తు చేశారు.



# సత్యం...అహింసే గాంధీజీ చూపిన బాట గాంధీ అడుగుజాడల్లో నడుద్దాం

## - మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు






**చండూరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):-**

చండూరు : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చండూరు మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపల్ పాలకవర్గం గాంధీ చిత్రపటానికి, గాంధీ సెంటర్ మరియు గాంధీజీ విద్యా సంస్థల యందు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సమానత్వం కోసం గాంధీజీ చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ దేశానికి సేవ చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. ఎలాంటి హింసకు తావు లేకుండా అహింస మార్గంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ పోషించిన పోరాటం భారత స్వాతంత్ర ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. సాధారణ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేసి, వారిలో చైతన్యం తీసుకురావడంలో గాంధీజీ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తేలుకుంట రాజకుమారి చంద్రశేఖర్, కోడి సుష్మా వెంకన్న, కటకం రమేష్, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, సామ సుజాత యాదవ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, కలేట్ల చంద్రకళ మారయ్య, షేక్ సలీమా షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ సాయి భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ జగన్, వార్డు ఆఫీసర్ శ్రీరాములు, ఎం. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ కలలుగన్న స్వరాజ్యమే మా లక్ష్యం

## - సర్పంచ్ ఇటికల శ్రీనివాస్

**పెన్ పహాడ్ , అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**




మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే మా లక్ష్యం అని గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని మాచారం గ్రామపంచాయతీలో శు క్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీనివాస్ తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నూతన గ్రామీణ అభివృద్ధి ప్రణాళిక 'వీబీజీ రామ్‌జీ' కింద గ్రామంలో చేపట్టాల్సిన వివిధ రకాల ప్రగతి పనుల నివేదికలను ప్రవేశపెట్టారు. గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువల ఆధునికీకరణ, తాగునీటి సౌకర్యాల మెరుగుదల, ఉపాధి హామీ అనుబంధ పనుల ముసాయిదా ప్రణాళికలపై సభలో విస్తృతంగా చర్చించారు. గ్రామసభ ముగిసిన అనంతరం, ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు సర్పంచ్ ఇటికాల శ్రీనివాస్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు కలిసి ఈ కార్డులను ఘనంగా అందజేశారు. నూతన కార్డుల పంపిణీ పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇటికాల శ్రీనివాస్ మాట్లాడుతూ, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనకై పంచాయతీ పాలకవర్గం నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. 'వీబీజీ రామ్‌జీ' నిధుల ద్వారా గ్రామంలోని మౌలిక వసతులను పూర్తి స్థాయిలో మెరుగుపరుస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. మాచారాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలందరూ సమిష్టిగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అని రెడ్డి సరిత సందీప్ రెడ్డి , ఆర్డబ్ల్యూఎస్ అధికారి జాన్ ఫ్రీడ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ హనీఫా, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి , గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామీణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**ఆలేరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలను పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు బాలస్వామి, బేతి రాములు, కొలుపుల హరినాథ్, బింగి రవి, రమణారెడ్డి, హరీషు మురళి హరికృష్ణ సత్తయ్య ఫయాజు చంద్రశేఖర్ ఆంజనేయులు టింకు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిర కరపత్రం ఆవిష్కరణ

## - గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో అక్టోబర్ 3 శనివారం ఉదయం 9 గంటలకు గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని అందుకు కరపత్రం శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దశరథ, పంచాయతీ కార్యదర్శి శశికాంత్ గౌడ్, నాయకులు మల్లేష్, బిక్షపతి ,వెంకటేష్, ఆంజనేయులు, రమేష్ సురేష్ నర్సింగరావు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ మార్గం నేటి సమాజానికి ఆదర్శం

**హాలియా,అక్టోబర్2(ప్రజా జ్యోతి)**

జాతిపిత మహాత్మా గాంధీ బోధించిన సత్యం,అహింస సమానత్వం, స్వావలంబన వంటి ఉన్నత ఆశయాలు నేటి ఆధునిక సమాజానికి ఎంతో ఆదర్శ దాయకమని చేనేత సంఘం డైరెక్టర్ గడ్డం రమణయ్య పేర్కొన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం హాలియా పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపిన మార్గంలో పయనించాలని, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి తెలిపారు. మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కొంగరి రవి, నామిని సుధాకర్,హరిబాబు, శంకర్,సుమన్,ముసిని యాదగిరి,శ్రీనివాస్, ఏడుకొండలు,గడ్డం కృష్ణ,ప్రసాద్, శ్రీను,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల సుడిగుండంలో జర్నలిస్టులు

# హక్కుల కోసం జర్నలిస్టుల పోరుబాట

**చండూరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):-**

నల్గొండ జిల్లా  చండూరు శ్రీటీయూడబ్ల్యూజేఐజేయూ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం శుక్రవారం చండూరులో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు ర్యాలీగా చేరుకున్న జర్నలిస్టులు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు.జర్నలిస్టులకు సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయడం, జర్నలిస్టులు మరియు మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావడం, వర్కింగ్ జర్నలిస్టులకు చట్టబద్ధమైన రక్షణలను పునరుద్ధరించడం, మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయడం వంటి ప్రధాన



డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అలాగే అర్హులైన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి, చండూరు టీయూడబ్ల్యూజేఐజేయూ మండల అధ్యక్షుడు కర్నాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, కోశాధికారి నారబత్తుల రవీంద్ర చారి, నియోజకవర్గ



అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎరుకల వంశీ తదితరులతో పాటు నల్ల స్వామి, మాదగోని శ్రీనివాస్, గంట శ్రీను, గంట విజయ్, సంగెపు మల్లేష్, జయకృష్ణ, ఆవుల శేఖర్, జక్కలి నాగరాజు, సంగెపు మల్లిఖార్జున్, దోటి లింగస్వామి,మాదగోని ఆంజనేయులు,అబ్బరబోయిన రవి తదితర పలువురు జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యమే లక్ష్యం - సర్పంచ్ ఒగ్గు కిరణ్

**పెన్ పహాడ్ , అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):**




మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావడమే లక్ష్యంగా సింగరెడ్డిపాలెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గ్రామ సర్పంచ్ ఒగ్గు కిరణ్ స్పష్టం చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు సమర్పించారు.అనంతరం సర్పంచ్ ఒగ్గు కిరణ్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక గ్రామసభకు మండల ఏపీఓ రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో 'విలేజ్ డెవలప్‌మెంట్ ప్లాన్' లో ప్రవేశపెట్టబోయే పలు అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించి, ప్రణాళికలను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఒగ్గు కిరణ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. సింగరెడ్డిపాలెంను మండలంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.మండల ఏపీఓ రవి మాట్లాడుతూ.. గ్రామసభ ద్వారా ప్రజల నుంచి వచ్చే ప్రతిపాదనలకే ప్రాధాన్యతనిస్తూ విలేజ్ ప్లాన్‌లో పనులను చేర్చడం జరుగుతుందన్నారు. మంజూరైన ప్రతి పని లోనూ పూర్తి పారదర్శకత, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధి కారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్ , వార్డు సభ్యులు , గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ అఖిల్,ఈసీ ఏక స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి,వివిధ సంఘాల ప్రతినిధులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మర్ నైట్స్' పుస్తకావిష్కరణ

**నల్లగొండ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

కేతేపల్లి మండలం ఇనుపాముల ప్రభుత్వ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, రచయిత గెండెల శ్రీనివాసు రచించిన సమ్మర్ నైట్స్ పుస్తకాన్ని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే రిక్రియేషన్ సెంటర్‌లో ఆవిష్కరించారు.కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకుడు కె.లక్ష్మారెడ్డి, అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.సమాచార హక్కు చట్టం తొలి కమిషనర్ దిలీప్‌రెడ్డి, విద్యావేత్త ప్రొఫెసర్ ఉపేందర్‌రెడ్డి, పబ్లిక్ పాలసీ నిపుణుడు దొంతి నరసింహారెడ్డి తదితరులు పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రచయిత గెండెల శ్రీనివాసును వారు అభినందించారు.



# గాంధీజీ ఆశయాలే స్ఫూర్తిగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తా: సర్పంచ్

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 02,(ప్రజాజ్యోతి):**





గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన ఉద్యమాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యం కోసం మహాత్మా గాంధీజీ కన్న కలలను సాకారం చేయడమే లక్ష్యంగా గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తోందని, గ్రామంలోని మహిళల అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.గ్రామ సెక్రటరీ సరస్వతి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెంచిన 125 రోజుల పని దినాలను ఉపయోగించుకొని సగటు కూలి రూ.308 పొందాలని తెలిపారు. ఫారం పాండ్లు, బోర్ రీఛార్జ్ పనులు, పండ్ల తోటలు, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు తదితర వివిధ పనులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, అంగన్‌వాడీ టీచర్ కవిత, ఆశా కార్యకర్త శారద, నారాయణ, బాన్య, చిన్న, వినోద్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా స్వీపర్లకు చీరల పంపిణీ..

**నల్లగొండ అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి):**

గాంధీ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్వీపర్లకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ రీజనల్ సంఘం అధ్యక్షులు కొర్ర లింగా నాయక్ పదవీ విరమణ సందర్భంగా 12 మంది స్వీపర్లకు చీరలను పంపిణీ చేశారు.గిరిజన సేవా సంఘం అధ్యక్షులు ఆంగోత్ ప్రవీణ్ కుమార్, రీజనల్ సెక్రెటరీ డీజే రావు చేతుల మీదుగా స్వీపర్లకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లింగా నాయక్ తన ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంతి జీవితాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం చేయాలని ఆకాంక్షించారు. ఉద్యోగ జీవితంలో సేవలందించి నట్లుగానే, పదవీ విరమణ తర్వాత కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బాలమణి, ఆర్టీసీ సిబ్బంది, సంఘం నాయకులు, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా స్మార్ట్ కార్డుల పంపిణీ ముఖ్య అతిథులుగా హాజరైన పటేల్ రమేష్ రెడ్డి

**పెన్ పహాడ్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని మేగ్యతండ గ్రామంలో గ్రామ సర్పంచ్,భూక్యా రాజునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హత కలిగిన లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ సేవలు మరింత సులభంగా, వేగంగా మరియు పారదర్శకంగా అందించడంలో స్మార్ట్ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, లబ్ధిదారులకు అవసరమైన సేవలను సులభంగా పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.



# చీదేళ్ల గ్రామంలో ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు

**పెన్ పహాడ్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్ పూలమాల వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు గుర్రం అమృతారెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అనుముల శివాలయంపై దేవాదాయ శాఖ నిఘా.!

**- ఎండోమెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీ**

**- అనధికారిక చర్యలపై కఠిన హెచ్చరికలు**

**హాలియా,అక్టోబర్2(ప్రజా జ్యోతి)**

అనుముల గ్రామంలో వెలసిన పురాతన చారిత్రక శివాలయాన్ని శుక్రవారం దేవాదాయ ఎండోమెంట్ శాఖ అధికారులు ఆకస్మికంగా పరిశీలించారు.ఈ తనిఖీల్లో భాగంగా ఆలయ ప్రాంగణం,పురాతన విగ్రహాల పరిస్థితితో పాటు అక్కడ జరుగుతున్న పలు కార్యకలాపాలను అధికారులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ దేవాదాయ శాఖ అనుమతి లేకుండా ఆలయంలోని పురాతన విగ్రహాలను వెలికితీయడం,వేరే ప్రాంతాలకు తరలించడం,తిరిగి ప్రతిష్ఠించడం లేదా ఎలాంటి అనధికారిక కార్యకలాపాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.ఆలయ పవిత్రతను దెబ్బతీస్తూ, శాఖపరమైన నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆలయ ప్రాశస్త్యాన్ని,పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా పూజా కార్యక్రమాలు,ఇతర పనులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి ఇంద్రసేనారెడ్డి, సాంబయ్య, స్థానిక కౌన్సిలర్లు,దేపావత్ ప్రసాద్ నాయక్,పిల్లి ఆంజనేయులు, ఎడవల్లి రంజిత్,తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ ఆశయాలను ఆచరించాలి - ఏపీఎం అజయ్ నాయక్

**గరిడేపల్లి,అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):**

మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస,సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఏపీ ఎం అజయ్ నాయక్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం గరిడేపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించా రు.ఈ సందర్భంగా ఏపీఎం అజయ్ నాయక్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు నేటి తరా నికి మార్గదర్శకమని,గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వావలం బన సాధిస్తూ కుటుంబ సామాజి క అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.గాంధీజీ కలలుగన్న సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీలు సైదులు, సుజాత,అధ్యక్షురాలు వీరకుమా రి,కోశాధికారి రజియా,కార్యదర్శి గంగమ్మ,అకౌంటెంట్ దుర్గ,కవిత, 45 సంఘబంధం అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**నల్లగొండ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో మహాత్మాగాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి అందించిన సేవలు, అహింసా సిద్ధాంతం, సత్యాగ్రహం వంటి ఆశయాలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్మశానవాటిక ప్రహరి గోడకు చర్యలు

**చింతలపాలెం, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :**



మండల కేంద్రంలోని తిరుపతమ్మ - అంకమ్మ ఆలయానికి ఎదురుగా ఉన్న విశ్వబ్రాహ్మణుల స్మశానవాటిక సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. స్మశానవాటిక చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని కోరుతూ గ్రామ యువకుడు గంజి హనుమంతరావు స్థానికులతో కలిసి గత నెల రోజుల క్రితం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో పాటు గ్రామపంచాయతీ సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ప్రజా జ్యోతి సహా పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి స్మశానవాటిక ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రహరి గోడ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి స్పందించిన సర్పంచ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగాల పుల్లయ్య, మోర్తల వెంకట్‌రెడ్డి, గుజ్జుల నర్సింహారెడ్డి, షేక్ రియాజ్, కొండా తదితరులు పాల్గొన్నారు.

# చెరుపల్లి విరయ్య జ్ఞాపకార్థంగా అన్నదానం

**నార్కట్ పల్లి , అక్టోబర్ 02(ప్రజా జ్యోతి):**



నార్కట్ పల్లి , మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్మేంల గ్రామానికి చెందినకీ“ శే చెరుపల్లి విరయ్య జ్ఞాపకార్థంగా వారి కొడుకు కోడలు వేణు – నీలిమ కలిసి, బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్చంద సంస్థ ద్వారా 653 రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు చెరుపల్లి వేణు మాట్లాడుతూ.. మా ఇంటి పెద్ద మా నాన్న ఎంతో కష్టపడి మమ్మల్ని ఇంత పెద్దగా తీర్చి దిద్దరు, వారి ఆత్మ చల్లగా ఉండాలి అని,పితృదేవతలు, వారి దీవెనలు మా ముందు తరాలకు కావాలి కాబట్టి పితృ పక్షాల మాసం లో అన్నదానం చేపిస్తే కుటుంబనికి మంచిది అని నమ్మకం.వారు మా నుండి దూరమైనా, జ్ఞాపకాలు చెరిగిపోలేదు, మేం ఆర్థికంగా లేకపోయినా ఇతరులకు సహాయం చేసే స్నేహ గుణం నేర్పారు, ఆ స్ఫూర్తి తోనే ఈ రోజు 100 మంది నిరుపేదల ఆకలి తీర్చటం జరిగింది.ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో చెరుపల్లి శ్రీవాత్సవ్ –కీర్తన, మైత్రి మెడికల్ హాల్ రామోజు నాగచారి,బాలాజీ షాప్ రవి, గుంటూరి ఈశ్వర్ రావు విక్రమాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం

## స్వాములవారి లింగోటంలో ఘనంగా గాంధీ జయంతి

### - గ్రామసభలో తీర్మానాలు, అభివృద్ధిపై చర్చ

**చౌటుప్పల్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి )**



మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని, ఊరిని స్వచ్ఛమైన, స్వావలంబన కలిగిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని స్వాములవారి లింగోటం సర్పంచ్ బీమిడి ప్రదీప్ జీ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి సర్పంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రజలతో కలిసి సమగ్రంగా చర్చించారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాతరాజు ధనుంజయ, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ ఛైర్మన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) మాజీ ఛైర్మన్, మాజీ ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు

**ఆలేరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దశరథ, మాజీ వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు మల్లేష్, రమేష్ కుమార్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

## - జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తి

## - పలు గ్రామాల్లో అధికారుల సమావేశాలు

**మిర్యాలగూడ,అక్టోబర్ 02,(ప్రజాజ్యోతి):**





గ్రామాల అభివృద్ధి కోసం అవసరమైన పనుల ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తి అధికారులను ఆదేశించారు.మిర్యాలగూడ మండలం లోని బొట్యానాయక్ తండా, గూడూరు గ్రామ పంచాయతీలలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రజల భాగస్వామ్యంతో అధికారులు గ్రామసభ నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2027–28 కొరకు పీపుల్స్ ప్లాన్ క్యాంపియన్ , వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక తయారు చేయుట,వివిజిరామ్ జి కింద తెలంగాణ జలసిరి పనులు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి ఊరికి ఊట కుంట, ప్రతి రైతుకు ఫారం పాండు, బోర్ వెల్స్ కు రీఛార్జి గుంతల ఏర్పాటు పై అవగాహన కల్పించారు. ప్రతి ఆర్సిసి ఇంటికి రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, కమ్యూనిటీ సోక్ పిట్ మొదలగు పనులు, ఎస్బిఎం నిధుల కింద డ్రైన్ ఎండ్ కమ్యూనిటీ సోక్ పిట్ పనులు చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా అభివృద్ధి చేయాలనే ఎజెండా అంశాలపై వివరించారు.వీజీపీపీలో ఇంతవరకు ఉన్న ఆస్తులు ప్రస్తుతం చేపడుతున్న పనులు, గుర్తించిన సమస్యల నూతన పనులు, 375 పనుల నుండి గ్రామానికి అవసరమైనవి సెలెక్ట్ చేసుకుని ప్రణాళిక తయారు చేయుట గురించి వివరించారు. 4 రకాల చెత్త, ఎస్ఎంఎం రూల్స్ 2026 పై అవగాహనా కల్పించారు. ఏక్ పేడ్ మాకి నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు . బొట్యానాయక్ తండా గ్రామ పంచాయతీలో చెత్త బుట్టలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ రాఘవరావు, ఎంపీడీవో శేషగిరి శర్మ, గ్రామీణ అభివృద్ధి ఏపీ డి గార్లపాటి జ్యోతిలక్ష్మి, తహసిల్దార్ పి. శ్రీనివాస్, ఎంపీ ఓ ఎం.రమేష్,వి బి జీ రామ్ జీ సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా దర్గా హజరత్ ఘఫ్ఫార్ ఖాద్రి రూహి బియా బాని గంధం ఊరేగింపు

**భువనగిరి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణంలోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద గల దర్గా,హజరత్ గఫ్ఫార్ ఖాద్రీ ఊర్ఫ్ బియబాని 47వ ఉర్సు ఉత్సవాలు ప్రారంభమైనవి. సాయంత్రం 6 గంటలకు ఖాజి మోహల్ల దర్గా సజ్జద నషీన్,అంజద్ బియాబానీ ఇంటి వద్ద నుంచి భక్తి శ్రద్ధ లతో గంధం ఊరేగింపు డబ్బు,వాయి ద్యాలతో రఫాయి,ఫఖీర్ ల విన్యాసా లతో నాతే షరీఫ్ పఠిస్తు ప్రారంభమై సమద్,చౌరస్తా జలీల్ పుర మీదుగా హైదరాబాద్ చౌరస్తా నుంచి ఈద్గాలోని దర్గా వరకు కొనసాగింది. అనంతరం దర్గా వద్ద పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థన చేశారు.రాత్రి 8 గంటలకు సజ్జాద నషిన్ ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం అనంతరం ఖవ్వాలి,ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎండీ అబ్దుల్ సమీ ఎండీ అఫ్జల్ బియాబాని ఎండీ ఇఫ్తేఖార్ 8వ వార్డు కౌన్సిలర్ శేక్ తాహేర బబ్లు వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ వసీమ్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి ..

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి.
- ప్రభుత్వం ఇళ్ల స్థలాలతో- పాటు ఇల్లు కేటాయించాలని డిమాండ్..
- ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే హెల్త్ కార్డులు ఇవ్వాలి..
- జర్నలిస్టులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలి..

**నల్గొండ అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి):**

ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని టి యు డబ్ల్యూ జే ( ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధనకై టీయూడబ్ల్యూజే ఐజేయు పిలుపుమేరకు శుక్రవారం నల్లగొండలోని రామగిరిలో గల గాంధీ పార్క్ లో నిరసన తెలిపి అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులందరికీ ప్రభుత్వం వెంటనే వెంటనే ఇళ్ల స్థలాలతో పాటు ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే హెల్త్ కార్డులు అందించి జర్నలిస్టులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. అశ్వక్ అహ్మద్. చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్బోజు మదనాచారి , ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ , ఎలక్ట్రాన్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు మాదరి యాదగిరి నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు వంగాల శ్రీనివాసరెడ్డి , జిల్లా సంయుక్త కార్యదర్శి జిల్లా యాదయ్య, ప్రచార కార్యదర్శి.కె జగదీశ్వర చారి, డివిజన్




ఉపాధ్యక్షులు చింత యాదయ్య, తెలగమళ్ల దశరథ, జర్నలిస్టులు సోమ చంద్రశేఖర్, ఊర రమేష్, ఉయ్యాల లింగయ్య, ఎండి ఖుద్దుస్, దేవరకొండ యాదగిరి, డి సైదులు యాదవ్, చేపూరి రవి, ఎండి సయ్యద్, మేకల వెంకట్ రెడ్డి, ఎండి సలీం, టి సత్తిరెడ్డి, కట్ట సుధాకర్, చిలుముల నరేందర్, ఆర్ ఆకాష్, కే శ్రీనివాస్ గౌడ్, ఎన్ సుధాకర్, బి రామకృష్ణ, ఎన్ నాగరాజు, బోగరి రామకృష్ణ, టి శంకర్, కె నరసింహస్వామి, వెంకట్ రెడ్డి, వినోద్ కుమార్, ఈ సందీప్, కంది సూర్యనారాయణ, వి కిరణ్, బి స్వామి, గంగాధర వెంకటేశ్వర్లు, తిరుమలేష్, చెనగోని గిరిప్రసాద్, గుడిపాటి శ్రీను, అన్నిమళ్ల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం..

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్
- జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నల్గొండ
- జిల్లా పోలీస్ కార్యాలయంలో

గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ...

**నల్గొండ అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి):**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకొని ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సత్యం, అహింస, సహనం, క్రమశిక్షణ, మానవత్వం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు కేవలం స్వాతంత్ర్య పోరాటానికే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరి వ్యక్తిగత జీవితంలోనూ ఆచరించాల్సిన గొప్ప విలువలని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.పోలీస్ శాఖలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రజల పట్ల గౌరవం, బాధ్యత, నిబద్ధతతో వ్యవహరిస్తూ, చట్టాన్ని



సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలని తెలిపారు. గాంధీజీ ఆశయాలకు అను గుణంగా శాంతియుత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,ఎస్బీ డిఎస్పీ మల్లారెడ్డి, ఏ. ఆర్ డిఎస్పీ శ్రీనివాస్,ఎస్.బి సీఐ నాగరాజు,డి.సి ఆర్.బి సీఐ శ్రీను నాయక్,ఆర్ఐ సంతోష్, శ్రీను తో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓ మహాత్మా... ఇదిగో మా సమస్యలు.

### టి యు డబ్ల్యు జేయు ఆధ్వర్యంలో

### వినతి పత్రం అందజేత

**గుండాల, అక్టోబర్ 02(ప్రజా జ్యోతి) :**

గాంధీజీ జయంతి సందర్భంగా ఓ మహాత్మా ఇవిగోమా జర్నలిస్టుల సమస్యలు అంటూటియుడబ్ల్యూజెయు ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికిపలుసమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా టియుడబ్ల్యూజె యు జిల్లా కార్యవర్గ సభ్యులు అట్లా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంలో నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ,హెల్త్ కార్డులుఅందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్న లిస్టులుబజ్జూరి నాగరాజు, ఉప్పుల దశరథ, బొమ్మగాని రాజు పాల్గొన్నారు.



# మహనీయుల ఆశయాలతోనే బలమైన భారత్

# గాంధీ అహింసా మార్గం.. శాస్త్రి దేశభక్తి భావితరాలకు స్ఫూర్తి

## - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్ అక్టోబర్ 02(ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చూపిన సత్యం,అహింస,దేశభక్తి, సేవా మార్గాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా బలమైన,సమగ్ర భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ సత్యం,అహింస, సత్యాగ్రహం వంటి మార్గాలను ఆయుధాలుగా చేసుకుని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచిన మహాత్మా గాంధీ సేవలు చిరస్మరణీయమన్నారు.ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాల ద్వారా దేశ ప్రజలను ఏకం చేసిన గాంధీజీ నాయకత్వం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంతోనే దేశాభివృద్ధి సాధ్యమనే గాంధీజీ ఆశయాలను ముందుకు



తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.దేశ రక్షణలో సైనికులు, ఆహార భద్రతలో రైతుల ప్రాధాన్యతను గుర్తించి 'జై జవాన్‌జై కిసాన్' నినాదాన్ని ఇచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని కలెక్టర్ పేర్కొన్నారు.క్లిష్ట పరిస్థితుల్లోనూ ధైర్యం,నిబద్ధతతో దేశాన్ని నడిపిన శాస్త్రి జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు.మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి



తీసుకెళ్లి వారు చూపిన బాటలో పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, డీఆర్వో ప్రేమ్ రాజ్, డీఎంహెచ్‌వో వెంకటరమణ, ఈడీఎస్సీ కార్పొరేషన్ రాగి ఉపేందర్ రావు,ఆడిట్ ఆఫీసర్ శ్యామ్‌సుందర్ ప్రసాద్,డీసీఓ శ్రీరామ్,డీఎం సివిల్ సప్లైస్ శ్రీధర్ రెడ్డి,డీబీసీడీఓ విశాల్,ఏడీ ఫిషరీస్ ఆంజనేయ శర్మతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ జర్నలిస్ట్ ల రాస్తారోకో, ధర్నా

## ఆర్డీవో, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, గాంధీ విగ్రహాలకు వినతిపత్రాల అందజేత

**మిర్యాలగూడ, అక్టోబర్ 02, (ప్రజాజ్యోతి):** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కలిమెల నాగయ్య, టి.యు. డబ్ల్యూ.జె. జిల్లా ప్రచార కార్యదర్శి అస్లాం, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జూపల్లి బాలాజీ రావు లు కోరారు.శుక్రవారం దేశవ్యాప్త ధర్నాలో భాగంగా టి యు డబ్ల్యూ జె ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆర్డీవో కార్యాలయం ఎదుట రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, నూతన వేజ్ బోర్డుని ఏర్పాటు చేసి పత్రిక రంగాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు వేతనాలు పెంచాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికి ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులను మంజూరు చేసి జర్నలిస్టు కుటుంబ సభ్యులకు నగదు రహిత చికిత్సను అందించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, రైల్వే పాసులను ఇచ్చి ప్రయాణాలలో రాయితీ కల్పించాలని అన్నారు. అనంతరం ఆర్డీవోకు, సాగర్ రోడ్ లోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు.స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లను కలిసి




సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ కు రాసిన వినతి పత్రం అందజేశారు.జర్నలిస్టుల రాస్తారోకో, ధర్నాకు బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్ మద్దతు తెలిపి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు హమీద్, వాడపల్లి రమేష్, నాజీమ్, అశోక్, రంగా శ్రీనివాస్, పుప్పాల యాదగిరి వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కార్నర్ స్టోన్ స్కూల్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### జూడో లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేత

**మిర్యాలగూడ, అక్టోబర్ 02,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణంలోని సుందనగర్ లో ఉన్న కార్నర్ స్టోన్ ఇంటర్నేషనల్ స్కూల్లో గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ ఎం నాగభూషణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం షాటో ఖాన్ జూడో విద్యలలో ప్రదర్శన నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బెల్టులను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సి ఐ నాగభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకోవాలని అన్నారు. వాటి వలన క్రమశిక్షణ, మానసిక శారీరక వికాసం పెంపొందుతాయని అన్నారు. విద్యతో పాటు ఆత్మ రక్షణ విద్యలో ప్రత్యేక శిక్షణనిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సింగుపురం జగన్, మేనేజింగ్ డైరెక్టర్ గోరంట్ల జయ పాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎండి అవేజ్ బాబా, అధ్యాపక బృందం పాల్గొన్నారు.






## మహాత్ముని స్మరణలో జయంతి వేడుకలు



**గుండాల, అక్టోబర్ 2(ప్రజా జ్యోతి) :** యాదాద్రి జిల్లా గుండాల మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, నేటి సమాజానికి మార్గదర్శకాలుగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘంఅధ్యక్షుడు బజ్జూరి నాగరాజు, కాంగ్రెస్ మండలపార్టీఅధ్యక్షుడు ఇమ్మడిదశరథ గుప్తా, జిల్లా నాయ కులు ఏలూరు రాంరెడ్డి, పోడిశెట్టి వెంకన్న, గ్రామశాఖఅధ్యక్షుడు కోడపర్తి భాస్కర్, ఉప సర్పంచ్ ఆవులసాయి ప్రసాద్,శ్యామిశెట్టి శ్రీను, సతీష్,బాలలింగం, బుక్క చందు, అన్నేపర్తి యాదగిరి, ఆవులశ్రీను,లైబ్రరీ ఇంచార్జీ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

## - డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):-**

చండూరు లో ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శుక్రవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 33వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ



ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాక వారి ముఖంలో చిరునవ్వు చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ లభించదని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, కటకం రమేష్ లు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్



గోపాల్ రెడ్డి, లక్ష్మీ దంపతులను ఆదర్శంగా తీసుకొని చండూరులో డాక్టర్ కోడి శ్రీనివాసులు-అరుణ దంపతులు గాంధీజీ ఫౌండేషన్ ప్రారంభించి 33 నెలలుగా సుమారు 15 లక్షల రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులు నిరుపేదలకు అందించడం గర్వనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, కల్లెట్ల చంద్రకళ మారయ్య, షరీఫ్, పురోహితులు ప్రవీణ్ శర్మ, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ విజయ్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజానికి గాంధీజీ ఆదర్శం అహింస, సత్యం, సత్యాగ్రహం మార్గంలో యువత ముందుకు సాగాలి

**నడిగూడెం, అక్టోబర్ 02, ప్రజా జ్యోతి**

మండలంలోని నారాయణపురం గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అట్లూరి పుష్పావతి, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పావతి, నాగిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గాంధీజీ నేటి సమాజానికి ఆదర్శప్రాయులని అన్నారు. ఆయన అనుసరించిన అహింస, సత్యం, సత్యాగ్రహం వంటి మార్గాలు సమాజానికి మార్గ దర్శకమని పేర్కొన్నారు. యువత గాంధీజీ ఆశయాలను పాటిస్తూ సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం వీవీజీ రాంజీ ఉపాధి హామీ పథకంలోని వివిధ పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. చెరువుల సంరక్షణ, సాగునీటి కాలువల నిర్మాణం, చెరువుల పూడికతీత, ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రత్యూష, వార్డు సభ్యులు, టీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకుడు నాగేందర్, బీజేపీ గ్రామ శాఖ నాయకుడు మూల బిక్షారెడ్డి, సంఘబంధం అధ్యక్షురాలు, సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### టియుడబ్ల్యూజే ( ఐజేయు) ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కూన్ రెడ్డి బాలకోటి రెడ్డి

### - నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించిన అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

**నిడమనూరు, అక్టోబర్ 02(ప్రజా జ్యోతి):**

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టి యు డబ్ల్యూ జే ( ఐజేయు) అనుబంధ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు కూన్ రెడ్డి బాలకోటి రెడ్డి శుక్రవారం కోరారు. ఐజేయు పిలుపుమేరకు పాత తాలూకా నిడమానూరులో టియూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ఇల్లు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే హెల్త్ కార్డులు అందించి జర్నలిస్టులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని కోరారు. ఐజేయూ ప్రధాన డిమాండ్లు నూతన కమీషన్ ఏర్పాటు చేయాలి, పాత్రికేయుల భద్రత కోసం జాతీయ స్థాయిలో చట్టం తేవాలి, రద్దు చేయబడ్డ జర్నలిస్ట్ చట్టాలను పునరుద్ధరణ చేయాలి, నూతన వేతన మండలి ఏర్పాటు చేయాలని, అర్హులైన జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇచ్చి



క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందేలా చూడాలని వినతి పత్రంలో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బత్తుల సూరయ్య, ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్ రెడ్డి, కోశాధికారి జువ్వి రాజు, జిల్లా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి చీదల్ల నరహరి, అన్నెబోయిన కొండల్, కవి గాయకుడు, యూట్యూబర్ కంచి శ్రీనివాస్, బొజ్జ రవి, కంచర్ల రవీందర్ రెడ్డి, జెర్రిపోతుల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**చింతలపాలెం, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చింతలపాలెం మండల కేంద్రంతో పాటు గుడిమల్కాపురంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. గాంధీజీ సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలను స్మరించుకున్నారు. గుడిమల్కాపురంలో సర్పంచ్ పొల్లనేడి నర్సమ్మ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించగా, ముఖ్య అతిథిగా ఎంపీడీఓ ఆండాలు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా చింతలపాలెంలో సీపీఐ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని మతసామరస్య దినోత్సవంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తెల నారాయణరెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో జర్నలిస్టుల పోస్ట్‌కార్డు ఉద్యమం

## - క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్

**దేవరకొండ, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి) :**

జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని టియుడబ్ల్యూజె-143 దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా టియుడబ్ల్యూజె-143 రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని దేవరకొండలోని గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టులు నిరసనతో పాటు పోస్టుకార్డు ఉద్యమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె-143 దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం జెఎల్ఆర్ మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు జర్నలిస్టుల హక్కుల సాధనకు జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులను వెంటనే మంజూరు. చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులపై ప్రత్యేక దృష్టి సారించి వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని



విజ్ఞప్తి చేశారు.దేవరకొండతో పాటు అన్ని మండల కేంద్రాల్లో గాంధీ విగ్రహాల ఎదుట జర్నలిస్టులు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టి పోస్టుకార్డులను రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. వారం రోజుల పాటు, ఈ నెల 8వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు చంద్రమౌళి, సెక్రటరీ సైదులుగౌడ్, జాయింట్ సెక్రటరీ మహేష్, సలహాదారులు వెంకటరమణ, నాగిళ్ల రవి, గుండగాని యాకస్వామి, బొడ్డు మల్లేష్, రాజశేఖర్, అంజిబాబు, జెట్టి శంకర్, సురేష్, ఆంజనేయులు, టీయూడబ్ల్యూజే-143 యూనియన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేయాలి

## - అక్టోబర్ 9న బడంగ్‌పేట్‌కు భారీగా తరలిరవలని బీఎస్పీ నాయకుల పిలుపు

**దేవరకొండ, అక్టోబర్ 02,(ప్రజా జ్యోతి) :**

దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 9న బడంగ్‌పేట్‌లో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి భారీ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కాన్షిరాం 20వ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు.నియోజకవర్గ ఇంచార్జి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి నల్ల ప్రసాద్, దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి గాలి ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్ల ప్రసాద్ సమక్షంలో పలువురు బీఎస్పీలో చేరారు.నల్ల ప్రసాద్ మాట్లాడుతూ బహుజనుల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం, రాజ్యాధికార సాధన కోసం బహుజనులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాన్షిరాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అక్టోబర్ 9న బడంగ్‌పేట్‌లో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభకు బహుజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నాయకులు కోరారు.



# రైతు మహాసభలను విజయవంతం చేయాలి....!

## - ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ,అక్టోబర్ 02,(ప్రజాజ్యోతి):**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లాలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే అఖిల భారత 36వ, రైతు మహాసభలను విజయవంతం చేయడానికి కార్మికులు, కర్షకులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి కోరారు .మహాసభల విజయవంతం కోసం మిర్యాలగూడలో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశ రైతాంగ ఉద్యమ చరిత్రలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. నల్లగొండ గడ్డ అనేక రైతాంగ పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందని, అదే పోరాట స్ఫూర్తితో ప్రస్తుత రైతాంగ సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించడంతో పాటు, రైతాంగ ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకునేందుకు అఖిల భారత రైతు మహాసభలు వేదికగా నిలుస్తాయన్నారు.రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాలు ఐక్యంగా ముందుకు సాగితేనే ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమాలను




నిర్మించగలమన్నారు.నల్లగొండలో జరుగనున్న జాతీయ మహాసభలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతు నాయకులు, ప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జూలకంటి రంగారెడ్డి కోరారు.మహాసభల ప్రచారాన్నిగ్రామగ్రామాన, కార్మిక ప్రాంతాల్లో విస్తృతంగా నిర్వహించాలని, కార్మికులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలన్నారు. మహాసభల విజయవంతం కోసం విరాళాలు, ప్రచారం, ఇతర కార్యక్రమాల్లో కార్మికులు, ప్రజలు సహకరించాలన్నారు.సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవి నాయక్, రైల్వే హమాలి యూనియన్ నాయకులు నంద్యాల వేణుధర్ రెడ్డి, బధ్యానాయక్, ధనావత్ భాగ్య నాయక్, బాణావథ్ రెడ్య నాయక్,అజ్మీరా హుష్యా, బాలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి కాలువలో పడి వ్యక్తి మృతి

**నిడమానూరు, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**

ద్విచక్ర వాహనం అదుపుతప్పి కాలువలో పడి వ్యక్తి పెర్ల శరత్ కుమార్ మృతి చెందిన సంఘటన నిడమనూరు మండలం ముకుందాపురం శివారులోని ముదిమాణిక్యంమేజర్ కాలువలో చోటు చేసుకుంది.పోలీసులు, స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ మండలం శేషమ్మగూడెం గ్రామానికి చెందిన పెర్ల శరత్ కుమార్ అక్టోబర్ 01న స్నేహితుడు సురారపు రాజు,మంగనపల్లి నరేష్‌లతో కలిసి 'వనవాసం' కార్యక్రమానికి మరణించిన విషయం తెలుసుకొని ద్విచక్ర వాహనం మీద నిడమనూరు మండలంలోని మారుతివారిగూడెం గ్రామానికి వెళ్ళి తిరిగి స్వగ్రామానికి బయలుదేరి మార్గమధ్యలో ముదిమాణిక్యం కాల్వ మూల మలుపు వద్ద అదుపు తప్పి ద్విచక్ర వాహనం పల్టికోట్టి పెర్ల శరత్ కుమార్ ఎడమ కనుబొమ్మ , నుదుటి, తల కి వెనుక భాగంలో తీవ్ర గాయాలపాలైయ్యారు. ఆయన కాలువ నీటి నుండి బయటకు రాలేకపోవడంతో, నీటిలో మునిగి మరణించారు .ఈ ఘటన పై ఎస్ఐ డి.విజయ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.



# గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

## - సత్యం, అహింస, శాంతి సమానత్వమే మహాత్ముని బోధనలు..

## - రామగిరి లో గాంధీజీ విగ్రహానికి మంత్రి కోమటిరెడ్డి ఘన నివాళులు..

**నల్గొండ, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):**

మహాత్మా గాంధీ ఆశయాలను పూర్తిగా సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న పూజ్య బాపూజీ విగ్రహానికి మంత్రి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శాంతియుత వాతావరణంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. స్వరాజ్యం రాకముందే కుల వివక్షకు వ్యతిరేకంగా, మతసామరస్య సాధనకు, అన్ని మతాలను గౌరవిస్తూ ఆయన పోరాటం చేశారని పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవు తుందని బాపూజీ చెప్పారని గుర్తు చేశారు. ఆయన ఆదర్శాలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం మూసీ సమీపంలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సంకల్పించిందన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ మహాత్మా గాంధీ బాటలో నడుస్తూ గ్రామపంచాయతీ నిధులను నేరుగా సర్పంచ్‌ల ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గాంధీజీ ఆశయాలను పూర్తిగా సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

**గాంధేయ మార్గం నేటి తరానికి ఆదర్శం..**

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దక్షిణాఫ్రికాలో కుల, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసి, అనంతరం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీగా, అనంతరం మహాత్మా గాంధీగా



ఆయన పేరుగాంచారని తెలిపారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తే తప్పక విజయం సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని, నవ సమాజ నిర్మాణంలో సమానత్వ సాధనకు, లింగ సమానత్వానికి గాంధీజీ సిద్ధాంతాలు తోడ్పడతాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో గాంధేయవాదం స్పష్టంగా గోచరిస్తోందని తెలిపారు. పథకాల ప్రయోజనాలు నిరుపేదలు, అవసరమున్న వారికే అందాలన్న గాంధీజీ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

**శాంతి, అహింసా మార్గంలోనే సమాజాభివృద్ధి..**

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన శాంతి, అహింసా మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. సత్యం, అహింస, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో పాటించాలని సూచిం చారు. గాంధీజీ ఆశయాలను యువతకు తెలియజేస్తూ సమాజంలో



శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**బాపూజీ అడుగుజాడల్లో నడవాలి..**

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అహింస, సత్యం అనే ఆయుధాలతో పూజ్య బాపూజీ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించారని అన్నారు. గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

**కార్పొరేటర్ కవిత మాట్లాడారు..**

ఈ కార్యక్రమంలో దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, డీఎస్పీ శివరాం రెడ్డి, స్థానిక తహసిల్దార్ పరశురాం, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## - టి యూ డబ్ల్యూ జే (ఐజేయూ)

**హాలియా,అక్టోబర్2(ప్రజా జ్యోతి)**

జర్నలిస్టుల హక్కులు,భద్రత, సంక్షేమం,ఇతర సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా పట్టణ కేంద్రంలో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) పిలుపుమేరకు హాలియా పట్టణంలోని గాంధీ జయంతి సంద ర్భంగా విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఆ తర్వాత జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గాంధీ విగ్రహానికి అందించారు. అనంతరం తాహా సిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ అధికారికి జర్నలిస్టుల సమస్యలను వివరించి వినతి పత్రం అందించ చారు. జర్నలిస్టుల రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించాలని కోరారు. జర్నలిస్టులకు భద్రత,సామాజిక భద్రత,సంక్షేమం కల్పించడంతోపాటు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని టి యూ డబ్ల్యూ (ఐజేయూ) నాయకులు కోరారు. కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు వద్దిరెడ్డి వెంకట్ రెడ్డి,సముద్రాల దామోదర్,నామాలింగయ్య మహమ్మద్ కరీం,అబ్రార్,శ్రీధర్ రెడ్డి,వనమాల కోటేష్,జాన్ రెడ్డి,రవీందర్ రెడ్డి,రమణ తదితరులు పాల్గొన్నారు.



# వడాయిగూడెం శ్రీ బుగ్గ పోచమ్మ దేవాలయ యాదవ సంఘం అధ్యక్షులుగా రాసాల రాజు యాదవ్

**భువనగిరి అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం: వడాయి గూడెం గ్రామంలో ఈరోజు పెద్ద గొల్ల శెట్టి కిరణ్ యాదవ్ సారి గొల్ల సుక్కల శంకరయ్య యాదవ్ అధ్యక్ష తన యాదవ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ బుగ్గ పోచమ్మ దేవాలయ యాదవ సంఘం నూతన కమిటీ





ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..... కమిటీ అధ్యక్షులుగా రాసాల రాజు యాదవ్ ప్రధాన కార్యదర్శిగా శెట్టి సుమన్ యాదవ్ ఉపాధ్యక్షులుగా శెట్టి అశోక్ యాదవ్ కార్యదర్శిగా నోముల నరసింహ యాదవ్ కోశాధికారిగా సుక్కల శ్రీశైలం యాదవ్ సహాయ కోశాధికారిగా శెట్టి వంశీ యాదవ్ ముఖ్య సలహాదారులుగా.. శెట్టి ముత్తయ్య యాదవ్, చుక్కల శంకర్ యాదవ్, శెట్టి యాదగిరి సుప్రీం యాదవ్, శెట్టి గోపాల్ యాదవ్, చుక్కల దుర్గయ్య యాదవ్, రాసాల నరసింహ యాదవ్, శెట్టి శ్రీకాంత్ యాదవ్, శెట్టి నరసింహ యాదవ్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**ఆలేరు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్లు సరిత శ్రీకాంత్, సంపత్ ,నీరజ సిద్దులు, మున్సిపల్ ఆర్ ఐ వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కన్నుముక్కలలో మద్యం నిషేధం

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కన్నుముక్కల గ్రామంలో సర్పంచ్ చుక్క శోభ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేధిస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, మహిళలు, యువకులు మద్యం విక్రయాలు చేయబోమని ప్రతిజ్ఞ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే మొదటిసారి రూ.10 వేలు, రెండోసారి రూ.50 వేల జరిమానా విధించాలని గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పడమటి మహిపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి

### - టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్‌రావు





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02(ప్రజా జ్యోతి):**

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త డిమాండ్స్ డేలో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో నిరసన దీక్ష, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన దీక్షలో చలసాని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప జేయడంతో పాటు హెల్త్ కార్డులు, ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని, రైల్వే పాసులను యథావిధిగా అమలు చేయాలని, జర్నలిజం వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి కనీస వేతన విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి**

జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై ఇటీవల దాడులు పెరుగుతున్నాయని అన్నారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించి జర్నలిస్టుల సమస్యలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బుల్లెట్ ట్రైన్ కోసం చేపడుతున్న మౌన దీక్షకు జర్నలిస్టులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్, జిల్లా ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్‌శర్మ, జిల్లా కోశాధికారి గుంటూరు రాము, దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షుడు బాదే రాము, సీనియర్ జర్నలిస్టులు వర్దెల్లి అరుణకృష్ణ, నరసింహస్వామి, ఎలుక రాంరెడ్డి, దుబ్బాక మల్లారెడ్డి, సుంకరబోయిన వెంకటయ్య, ధనియాకుల వెంకటేశ్వర్లు, పల్లె మణిబాబు, కందుకూరి యాదగిరి, జీవన్ రెడ్డి, విక్రమ్, తల్లాడ చందన్, బైరబోయిన వెంకటేశ్వర్లు, షేక్ రషీద్, కందుల నాగరాజు, శిగ సురేష్, ఉయ్యాల నరసయ్య, కొండ్లె కృష్ణయ్య, వేణు, సుధాకర్, శ్రీరంగం వెంకన్న, సోమేశ్‌గౌడ్, మామిడి శంకర్, పులుసు నాగరాజు, గుడిపూడి రామకృష్ణ, బిగ్ టీవీ రామకృష్ణ, మహా న్యూస్ సురేందర్, జలగం మధు, తండు వెంకన్న, దుర్గం బాలు, అయోధ్యరెడ్డి, యోయో టీవీ శంకర్, జహీర్, వల్లాస్ శంకర్, పాషా, రామచంద్రరాజు, గుండాల లింగయ్య, లతీఫ్, అజీజ్, జానీపాషా, జలీల్, సయ్యద్, రాంబాబు, రామకృష్ణ, మీరా, రవి, మధు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముల ఆశయాలతో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి

# నేర ప్రవృత్తిని విడనాడాలి

### - సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02(ప్రజా జ్యోతి)**

మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి వంటి మహనీయులు చూపిన సత్యం, అహింస, ధర్మం, దేశభక్తి మార్గాల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ పిలుపునిచ్చారు. నేర ప్రవృత్తిని, ఇతరులను ఇబ్బందులకు గురిచేసే తత్వాన్ని విడనాడి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని మహాత్మా గాంధీ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను స్మరించుకున్న ఎస్పీ, "జై జవాన్‌జై కిసాన్" నినాదం ద్వారా దేశ రక్షణలో సైనికుల పాత్రతో పాటు దేశాభివృద్ధిలో రైతుల ప్రాధాన్యతను చాటిచెప్పారని పేర్కొన్నారు.

**మంచి మార్గంలో నడవడమే నిజమైన నివాళి**

మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి అందించే నిజమైన నివాళి అని ఎస్పీ అన్నారు. సమాజానికి ఇబ్బందులు కలిగించే నేరాలకు దూరంగా ఉంటూ, ఇతరుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మంచి వ్యక్తిత్వంతో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్‌డ్ డీఎస్పీ నరసింహాచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు




నారాయణరాజు, ప్రవీణ్‌కుమార్, జానయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, క్లోజ్ టీం ఇన్‌స్పెక్టర్ నవీన్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, ట్రాన్స్‌పోర్ట్ ఆర్ఎస్ఐ సురేష్, ఎస్ఐలు సాయిరాం, అన్వర్, అశోక్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్‌తో పాటు ఆర్మ్‌డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి






**భువనగిరి, అక్టోబర్ 2(ప్రజాజ్యోతి)**

జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలిటీయుడబ్ల్యూజే యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులుఎమ్మెల్యే, కలెక్టర్‌కు వినతులు జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయుడబ్ల్యూజే) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు యంబ నర్సింహులు డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) పిలుపుమేరకు గాంధీ జయంతి రోజు శుక్రవారం భువనగిరిలో టీయుడబ్ల్యూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహులుమాట్లాడుతూ.. జర్నలిస్టుల భద్రతకు చట్టం తీసుకురావాలని, నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అన్ని ఆస్పత్రుల్లో జర్నలిస్టుల హెల్త్ కార్డులు వర్తించేలా చూడాలని, ఆరోగ్యబీమా అమలు చేయాలని, జర్నలిస్టులకు రాయితీ రైల్వే పాసులు పునరుద్ధ రించాలని స్పష్టం చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని పేర్కొన్నారు. అంతకుముందు యూనియన్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కాగా, జర్నలిస్టుల సమస్యలను రాష్ట్రపతి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, వెంకారెడ్డి వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ పోతెంట్టి మంజుల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అవేజ్‌చిస్తీ, యూనియన్ జిల్లా కార్యదర్శి పోతెంట్టి కరుణాకర్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నరసింహచారి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎలిమినేటి జహంగీర్, కే.మల్లేష్‌చారి,భువనగిరి పట్టణ అధ్యక్షుడు ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ పి.లక్ష్మీనారాయణచారితో పాటు ఎం.చెన్నయ్య, పి.మల్లేశం,పాశం నవీన్, జి.హరిబాబు, ఎం.అనిల్‌కుమార్, ఆరే కుమార్, నల్ల వేణు, ఉదయ్‌రెడ్డి, కిషన్, మహేష్, బుగ్గ శ్రీనివాస్, సిద్ధుల శివ, భారత్ జాకీర్, బండారు జగదీష్, సత్యం, ముద్ర శివ, నిమ్మల సురేష్‌గౌడ్, కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):**

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన జోగు పాండుకు అందజేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన రెండు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగూరి పాండు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లసామి, దేవరాయ కుమార్, కుడికాల అఖిల బలరాం, జినుకల యాదగిరి, సయ్యద్ అజాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# టీషర్ట్ ఆవిష్కరణ

**చింతలపాలెం అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :**

గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు మద్దతుగా హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఫ్రెండ్లీ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మోర్తాల నాగిరెడ్డి తెలిపారు. హుజూర్‌నగర్, కోదాడ రెండు నియోజకవర్గాల పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, పోలీస్ డిపార్ట్‌మెంట్, అడ్వకేట్స్‌తో ఈ క్రీడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన టీషర్ట్స్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో అన్నపరెడ్డి అప్పిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. క్రీడల ద్వారా స్నేహభావం, సామాజిక సమన్వయం పెంపొందించడంతో పాటు యువతను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలనే సందేశాన్ని కార్యక్రమం ద్వారా చాటనున్నారు.టోర్నమెంట్ కన్వీనర్ మోర్తాల నాగిరెడ్డి, కొండ నాగయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# అహింసా సిద్ధాంతంతోనే శాంతియుత సమాజం..

- గాంధీజీ సేవలను స్మరించుకున్న సమాచార వికాస సమితి ప్రతినిధులు..
- నల్గొండలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు..





**నల్గొండ, అక్టోబర్ 2, (ప్రజా జ్యోతి):**

జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సమాచార వికాస సమితి జిల్లా అధ్యక్షుడు బైరు సైదులు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బోగరి రామకృష్ణ, బీసీ రాజ్యాధికార సంస్థ అధ్యక్షుడు కర్ణాటి యాదగిరి అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ పట్టణంలోని రామగిరి లో ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం సాగించిన పోరాటాన్ని, ప్రజల్లో ఐక్యత, సామాజిక సమానత్వం, సత్యం, అహింసా శాంతి భావాలను పెంపొందించేందుకు చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ అనుసరించిన సత్యాగ్రహం, అహింసా సిద్ధాంతాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని వారు పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, నిత్యజీవితంలో ఆచరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సమాజంలో వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని, శాంతి, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన మార్గమే సర్వ సమాజ అభ్యున్నతికి దోహదపడుతుందని వారు అన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమించాలి..

## - నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత.
## - ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాల ఆందోళన..
## 7న నల్గొండలో కూటమి ర్యాలీ..- కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్

**నల్గొండ అక్టోబర్ 2, (ప్రజా జ్యోతి):**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ వారాన్ని నిర్వహిస్తున్నట్లు ఇండియా కూటమి నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని యాదవ భవన్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రధాన ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ భారతీయ జనతా పార్టీకి అనుకూలంగా జరుగుతోందని ఆరోపించారు. ఈ ప్రక్రియ దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నాయకత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. సుమారు 13 కోట్ల మంది సామాన్య, పేద ప్రజల ఓట్లు తొలగించారని పేర్కొంటూ, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజలు, ముఖ్యంగా యువత ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 5న అఖిలపక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు, 7వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. క్లాక్ టవర్ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగుతుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలు రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఓబీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ముంతాజ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, ఎండి అజీజ్, మట్టపల్లి నాగరాజ్, అనంత సాయికుమార్, దండంపల్లి శంకర్, దీపంగి అశోక్, మధగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



